# 06th Day Events of Manuscriptology & Palaeography workshop

తేది: 26.09.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో తాళపత్రాలు, శాసనాలకు సంబంధించి "మ్యానుస్క్రిప్టాలజీ అండ్ ఫాలియోగ్రఫీ" అన్న అంశంపై డా. శ్యామల పర్యవేక్షణలో జరుగుతున్న వర్క్‌షాపులో భాగంగా ఆరవ రోజు కాలీకట్ యూనివర్శిటీ, కేరళ ఆచార్య విశాలాక్షి గారు పాల్గొని ప్రాచీన గ్రాంధిక వర్ణమాలను, పద ప్రయోగాన్ని బోర్డుపై రాస్తూ వర్క్‌షాపులో పాల్గొన్న సభ్యులకు నేర్పించారు. ప్రాచీన గ్రాంధిక వర్ణాలు (అక్షరాలు) చాలా వరకు తమిళ, మలయాళ వర్ణాలను పోలి ఉంటాయని ఉదాహరణగా తమిళ, మలయాళ అక్షరాలతో పోల్చి వివరించారు. ప్రాచీన గ్రాంధిక వర్ణమాలను అనుకరిస్తూ ద్రావిడ భాషలైన తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలు ప్రత్యేకమైన వర్ణమాలను ఏర్పరుచుకొన్నప్పటికీ ఉచ్చరణలో పెద్దగా మార్పు ఏమీ ఉండదని అన్నారు.




